

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం । 21 । జూన్ । 2023 । పేజీలు : 7


## మహిళా అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన షెడ్‌ను ప్రారంభించిన మంత్రి



**సూర్యాపేట టౌన్ జూన్ 20 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న మహిళా అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన నూతన షెడ్‌ను విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయాల చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...... ప్రభుత్వ విడుదల చేస్తున్న ఉద్యోగాలకు పోటీ పరీక్షలకు ప్రిపైర్ అవుతున్న అభ్యర్థుల కోసం మద్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన మంత్రి జగదీష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయానికి ప్రతి రోజు 200 మంది యువకులు, 100కు పైగా మహిళలు పరీక్షలకు సిద్ధమవటం కోసం ఇక్కడికి వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు, కౌన్సిలర్లు నిమ్మల స్రవంతి, తాహేర్ పాషా, సురేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వై వెంకటేశ్వర్లు, ఉప్పల ఆనంద్, నాగయ్య, రాజేందర్, శభరినాథ్, సలీం, గ్రంథాలయ లైబ్రేరియన్ శ్యామ్ సుందర్‌రెడ్డి ఎమ్‌వి రంగారావు, విజయ, భాస్కర్, సృజన తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ దందా



- తాజాగా గడిచిన రెండ్రోజుల నుంచి 30 టన్నుల రేషన్ దిగుమతి చేసుకున్న రైస్‌మిల్లర్లు..!
- మూడు నెలల నుంచి 89 టన్నుల రేషన్ అక్రమ మార్గంలో దిగుమతి చేసుకున్న వైనం..!
- మిల్లులోనే స్టాక్..!

**మిర్యాలగూడ జూన్ 20 (మనం న్యూస్):** ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల సంస్థ ద్వారా రైస్ మిల్లులను స్థాపించి ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ రంగాన్ని అభివృద్ధి చేసి వరి ఉత్పత్తుల మార్కెట్‌ను విస్తరించి రైతులకు అధిక లాభాలను తెచ్చి పెట్టాలని సన్నద్ధమవుతున్న తరుణంలో మరోవైపు రేషన్ మాఫియా దందాకు అడ్డుకట్ట వేయకపోగా రైస్ మిల్లర్లు దళారులతో చేతులు కలిపి రేషన్ అక్రమాలకు సహకరిస్తూ ప్రభుత్వ సరుకు(రేషన్ బియ్యం) పక్కదారి పట్టిస్తున్నట్లు ఇప్పటికే సివిల్ సప్లై అధికారులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.అందుకు నిదర్శనంగానే నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు వద్ద గల ఓ రైస్ మిల్లుకు రేషన్ రవాణ అవుతున్న స్పందించకపోవడం ఆరోపణలకు బలాన్నిస్తోంది.రాష్ట్రం తో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు రైస్ మిల్లుల్లో పీడీఎస్ బియ్యం పట్టుబడుతున్న ఆ పీడీ ఎస్ బియ్యం కస్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోటాలో భర్తీ చేస్తున్నప్పటికి సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం సివిల్ సప్లై శాఖ అధికారుల నిర్లక్ష్యానికి అవినీతికి పరాకాష్టగా మారిందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైస్ మిల్లుల ఏర్పాటుకు ముందుకు..

వివరాలు 2లో

## చదువుతోపాటు సామాజిక సేవల పట్ల
# అవగాహన పెంచుకోవాలి

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**భువనగిరి, జూన్ 20 (మనం న్యూస్):** చదువుతోపాటు సామాజిక సేవల పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు పమేలా సత్పథి విద్యార్థులకు సూచించారు. మంగళవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతిలో పదికి పది జీపీఏ మార్కులు సాధించిన 39 మంది విద్యార్థులను (ఇందులో 17 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, 22 మంది ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉన్నారు) జిల్లా కలెక్టర్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అభినందిస్తూ మెమెంటోలు, సర్టిఫికెట్లు బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో పదికి పది జిపిఏ సాధించిన విద్యార్థులలో 32 మంది బాలికలు ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు చదువులో ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని, వాటిని సాధించేలా పరిశ్రమించాలని, లక్ష్యసాధనలో అలసత్వం, అశ్రద్ధ విడనాడాలని, చదువుతోపాటు క్రీడలు, సామాజిక సేవల పట్ల స్పష్టమైన అవగాహన పెంచుకోవాలని అన్నారు. స్టూడెంట్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ విభాగాల కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ బాలాజీ, డైరెక్టర్లు అంజయ్య, హమీద్, రాంబాయి, శ్రీనివాస రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ సభ్యులు మశ్చేందర్ పాల్గొన్నారు.



# అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ వన్

**– ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి**

**భువనగిరి, జూన్ 20 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల తరగతి గదులలో ఉండాల్సిన అన్ని సౌకర్యాలను ముఖ్యమంత్రి కల్పిస్తున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా దినోత్సవ కార్యక్రమం స్థానిక ఏ.కే. ప్యాలెస్ లో పెద్ద ఎత్తున నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సారథ్యంలో అని రంగాలలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నదని, అలాగే విద్యారంగంలో కూడా మొదటి స్థానానికి చేరుకుంటున్నట్లు తెలిపారు. తరగతి గదులలో ఉండాల్సిన ప్రతి సౌకర్యాన్ని కల్పించడం జరుగుతున్నదని, విద్యారంగానికి ముఖ్యమంత్రి ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తమ పిల్లలుగానే భావించి బోధన చేస్తున్నారని, ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తెస్తున్నారని, అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు బాగా చదువుకోవాలనే తపనతో వారి భవిష్యత్తుకు అన్ని విధాల అండగా ఉండాలని, తమ పిల్లలతో ప్రతి రోజూ రెండు గంటలైనా గడపాలని, పిల్లలను సరైన దారిలో పెట్టే అవకాశం తల్లిదండ్రులకు మాత్రమే ఉంటుందని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల 21 రోజుల కార్యక్రమాలలో అన్ని శాఖల అభివృద్ధిని వివరిస్తున్నామని, మంగళవారం విద్యా పండుగ చేసుకుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో మన ఊరు మనబడి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారని, అలాగే ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టారని అన్నారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకమే కాకుండా పిల్లలకు ఈరోజు నుండి పాఠశాల్లో రాగిజావ అందిస్తున్నదని, ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాగా కష్టపడుతున్నారని అన్నారు. ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ ఫైల్స్ కూడా త్వరలోనే నల్గొండ జిల్లా నుండి మన జిల్లాకు వస్తున్నట్లు తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల చదువు పట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి కార్పొరేట్ పాఠశాలల తరహాలో జరుగుతున్నట్లు తెలిపారు. వేలకోట్లతో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టి, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన కోసం మంచి ఆశయంతో ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు.



ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలియజేస్తూ, ప్రభుత్వ పాఠశాలలకు దూరంగా ఉన్న ఆవాసాలు, తండాలకు ఎలక్ట్రిక్ వాహన సౌకర్యం సమకూరిస్తే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, అందుకు తగిన చర్యలు చేపడతామని అన్నారు. ఈసారి పదవ తరగతిలో జిపిఏ పదికి పది వస్తే ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాల సంఖ్య పెరుగుతుందని, అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి జిల్లాలో విద్యారంగం పట్ల గత తొమ్మిది సంవత్సరాలుగా చేపడుతున్న వివిధ కార్యక్రమాల ప్రగతి నివేదికను వివరించారు. జిల్లాలో మొత్తం 921 పాఠశాలల్లో 1,09,387 మంది విద్యార్థులు ఒకటి నుండి 12 వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్నారని, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 744 ప్రభుత్వ పాఠశాలలు, 158 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని, 19 పాఠశాలలు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడే రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని, వీటిలో మొత్తం 7531 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, 3944 మంది ఉపాధ్యాయులు ప్రభుత్వ..

2 లో

# అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్‌వన్

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలల్లోను, 3071 మంది ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలల్లో బోధిస్తుండగా, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సుమారు 516 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారని తెలిపారు. అరకొర వసతులతో, వెలసిన గోడలతో చితికిన తెలంగాణ ప్రభుత్వ బడి 'మన ఊరు మన బడి', 'మన 'బస్తీ – మన బడి' కార్యక్రమాలతో సకల వసతులతో కొత్త రూపును సంతరించుకున్నవని, ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలు మొదటి దశలో ఆకర్షణీయంగా, అందంగా తయారయ్యాయని, ఆయా పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోవడంతో పాటు గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నతమైన నాణ్యమైన విద్య లభిస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పాఠశాలల అభివృద్ధి కోసం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకమని, జిల్లాలోని 712 ప్రభుత్వ, స్థానిక సంస్థల ఆధ్వర్యంలోని పాఠశాలల్లో చదువుతున్న సుమారు 55012 మంది విద్యార్థులకు సమగ్రమైన, నాణ్యమైన విద్యనందించడానికి ముఖ్యమంత్రి 28 మార్చి 2022 నాడు దీనికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దశల వారీగా రానున్న 3 సంవత్సరాల కాలంలో సకల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చి అత్యున్నత స్థాయిలో విద్యనందించేలా సమాజ భాగస్వామ్యంతో బడిని తీర్చిదిద్దుతున్నారని, ఇందులో భాగంగా మొదటి దశలో 251 (35 శాతం) పాఠశాలల్లో కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని, తద్వారా మొదటి దశలో 19250 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారని, ఇందుకోసం 81 కోట్ల 4 లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు, మూడు దశలలో దీన్ని పూర్తి చేయడానికి 244 కోట్ల రూపాయలతో ప్రణాళికలు రూపొందించి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మన జిల్లాలోని 712 ప్రభుత్వ పాఠశాలల్లోని సుమారు 55012 మంది పిల్లలు మధ్యాహ్న భోజన పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈరోజు నుండి ఉదయం పూట రాగి జావ విద్యార్థులకు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమని, జిల్లాలోని 712 ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకుంటున్న 55012 మంది విద్యార్థులకు ఉదయం రాగి జావను అల్పాహారంగా ఇస్తున్నట్లు, దీని వల్ల విద్యార్థులకు అవసరమైన కాల్షియం, ఇనుము, మినరల్స్, విటమిన్స్ వంటివి సమృద్ధిగా లభిస్తాయని తెలిపారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు బడిని బలోపేతం చేస్తూనే మరో వైపు విద్యార్థులందరూ నాణ్యమైన విద్యను పొందేలా చేయడానికి, ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5 తరగతుల విద్యార్థులలో సామర్థ్యాలను వెలికితీయడం కోసం 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందు కోసం జిల్లాలోని 1364 మంది ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమం ద్వారా 24919 మంది విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందుతున్నారని తెలిపారు. స్నేహిత కార్యక్రమం ద్వారా జిల్లాలో 60 వేల మంది విద్యార్థులలో అవగాహన కల్పించడం జరిగిందని, అలాగే కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులను, ఉత్తమ విద్యార్థులను, అలాగే మన ఊరి మనబడి కార్యక్రమంలో పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేసిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలను అవార్డులు, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. తొలిమెట్టు కార్యక్రమంలో అభ్యసనా పరికరాల ఎగ్జిబిషన్ ను తిలకించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి, జిల్లా గ్రంథాలయం సంస్థ అధ్యక్షులు అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిహెచ్. కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, ఎంపీపీలు నిర్మల, సుశీల, సుధాకర్ గౌడ్, జెడ్పిటిసిలు బీరు మల్లయ్య, అనురాధ, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# పీడీఎస్ దందా

(మొదటి పేజీ తరువాయి)

..వస్తున్నా అదికారుల వ్యవహారంపై నే అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఆయకట్టు ప్రాంతమైన మిర్యాలగూడ,హుజూర్ నగర్,ఇతర ప్రాంతాల నుంచి పీడీ ఎస్ బియ్యం రైస్ మిల్లులకు బహిరంగ మార్కెట్ కు రవాణ అవుతున్నది అందరికీ తెలిసిందే.అయినప్పటికీ సివిల్ సప్లై అధికారులు కనీసం దాడులు చేసి రేషన్ స్టాక్ లను గుర్తించి స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవు.ప్రభుత్వం ముందుగా సివిల్ సప్లై శాఖను ప్రక్షాళన చేసి రైస్ మిల్లులు స్థాపనకు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తుంద్రు.

**పీడీఎస్ దందా గూడూరు**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు వద్ద గల ఓ రైస్ మిల్లు కొన్ని నెలలుగా పీడీఎస్ దందాకు కేరాఫ్ గా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.డే అండ్ నైట్ లో ఈ మిల్లుకు పీడీ ఎస్ బియ్యం దిగుమతి చేసుకుంటుంద్రని తెలుస్తోంది.ఆర్డీవో డీఎస్పీ సివిల్ సప్లై డీ టీ సహ ఇతర ముఖ్యమైన అధికారులు కలిగిన రెవెన్యూ డివిజన్ కేంద్రమైన మిర్యాలగూడ కు అతి దగ్గరలో ఉన్న గూడూరు గ్రామంలోని ఆ రైస్ మిల్లులో పీడీ ఎస్ దందా యదేచ్ఛగా సాగుతుండటం గమనార్హం.గడిచిన మూడు నెలలుగా ఆ రైస్ మిల్ నిర్వాహకులు మొత్తం 89 టన్నుల రేషన్ బియ్యం అక్రమ మార్గంలో దిగుమతి చేసుకున్నట్లు తెలిసింది.అయితే గతంలో దిగిన పీడీఎస్ బియ్యంలో 29 టన్నులు సీఎంఆర్ కోటా కింద భర్తీ చేయగా 30 టన్నులను సన్న బియ్యం లో మిక్సింగ్ చేసి బహిరంగ మార్కెట్ కు తరలించినట్లు తెలుస్తోంది.అయితే తాజాగా రెండు రోజుల నుంచి మళ్లీ 30 టన్నుల పీడీఎస్ బియ్యం దిగుమతి చేసుకొని రైస్ మిల్లులోనే డంపు చేసింద్రు.ఈ పీడీఎస్ బియ్యం బస్తాల పై నల్ల పట్టాను కప్పి భద్రపరచినట్లు సమాచారం.ఇప్పటికే ఇక్కడ గూడూరు రైస్ మిల్లులో రేషన్ స్టాక్ ఉన్నట్లు ప్రచారం సాగుతున్న ఆ వైపు దృష్టి సారించకపోవడం అధికారులకు ఏ మేరకు కాసులు అందుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.తాజాగా దిగుమతి చేసుకున్న రేషన్ స్టాక్ ను సీఎంఆర్ భర్తీకి లేదా సన్న బియ్యం లో మిక్సింగ్ చేసి బహిరంగ మార్కెట్ కు తరలించేందుకు ఆ రైస్ మిల్లర్లు ఇప్పటికే ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.సదరు రైస్ మిల్లర్లు సివిల్ సప్లై, పోలీస్ శాఖలో పలువురు ఆఫీసర్ల పూర్తి సహకారంతోనే ఈ దందాను సాగిస్తున్నట్లు స్వయంగా రేషన్ మాఫియా చేసే రైస్ మిల్లర్లే ప్రచారం చేసుకుంటున్న తరుణంలో అధికారులు ఎటువంటి స్టెప్ తీసుకుంటారో అనేది వేచి చూడాలి.

# ఎమ్మెల్యే నోముల భగత్ ఆధ్వర్యంలో భారీ చేరికలు

**హాలియా, జూన్ 20(మనం న్యూస్) :**

అనుముల మండలంలో వివిధ గ్రామాల నుంచి సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరాయి. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారు.ఇక్కడ గెలిచిన నాయకులు హైదరాబాదులో ఉండి ఇక్కడ ఒకరిద్దరి స్థానిక నాయకులు రాజకీయాలు చేస్తూ ప్రజలను బెదిరించి రాజకీయం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేసి భారత దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చేశారుభారతదేశం మొత్తం ఇలాంటి పథకాలు అమలు చేస్తే భారతదేశ ఎంత అభివృద్ధి చెందుతుందో మీరే ఆలోచించాలి. ఈ కార్యక్రమం లో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, పిఎసిఎస్ జిల్లా డైరెక్టర్ విరిగినేని అంజయ్య ,మున్సిపల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య ,మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రా రెడ్డి,మాజీ



మార్కెట్ చైర్మన్ యడవెల్లి మహేందర్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు ,మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు ,ఎంపీటీసీ ఊర్లగొండ వెంకటేశ్వర్లు ,కౌన్సిలర్ ప్రసాద్ నాయక్,నల్లబోతు వెంకటయ్య ,కో ఆప్షన్ చాపల సైదులు,అన్వర్, సర్పంచ్ నాగరాజు,నాయకులు ఆంజనేయులు ,బందిలి పెద్ద సైదులు,సైదా చారి ,అశోక్ ,రామలింగయ్య,షకీల్,గోపిషెట్టి సైదులు ,జానకి రాములు,బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జి పిల్లి అభినయ్ యాదవ్ ,కేతేపల్లి సైదులు,భాస్కర్ ,మరియు ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనానికి పది లక్షల ఆర్థిక సహాయం



**మేళ్లచెరువు, జూన్ 20 (మనం న్యూస్ ) :** మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా మండలంలో వేపల మాధవరం గ్రామం నందు నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనమునకు పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించింది.పది లక్ష ల రూపాయల చెక్కును ప్రెసిడెంట్ వరక్స్ మరియు యూనిట్ హెడ్ ఎన్ శ్రీనివాసరావు వెపల మాధవరం గ్రామపంచాయతీ సర్పంచ్ సునీత బాలరాజు మరియు ఎంపీటీసీ కొండలరావు కి అందచేశారు.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాల క్రింద పరిసర గ్రామాల అభివృద్ధి కొరకు ఈ ఆర్థిక సహాయం అందిచడం జరిగింది అని సంస్థ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు అన్నారు. వెపల మాధవరం గ్రామ అభివృద్ధి కొరకు సహకారం అందిస్తున్న మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కి గ్రామ సర్పంచ్ సునీత బాలరాజు, గ్రామ ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ వైస్ ప్రెసిడెంట్ మస్తాన్, అబ్బాస్ మరియు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సంస్థ జనరల్ మేనేజర్ డాక్టర్ నాగేశ్వరావు, అడ్వైసర్ జగన్నాథరావు, మైన్స్ డిజిఎమ్ అప్పలరాజు, రత్నం,శ్రీహరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు : ఏడీఏ నీలిమ



**బీబీనగర్, జూన్20, (మనం న్యూస్) :** ఫెర్టిలైజర్ దుకాణాలలో కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ నీలిమ అన్నారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి దీప్తి, పోచంపల్లి అధికారి ఖాన్ లతో కలిసి మండలంలోని భట్టుగూడెం, రాఘవపురం గ్రామాల్లోని ఫెర్టిలైజర్ దుకాణాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్ లలో ఉన్న విత్తనాలు, మందులను పరిశీలించారు. ఏమైనా కల్తీ విత్తనాలు అమ్మితే తమకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు.

## ఉత్తమ ఎస్ఎంసీ చైర్మన్ అవార్డు అందుకున్న కళ్యాణ్



**మోత్కూరు, జూన్ 20(మనం న్యూస్) :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ దండ్ల కళ్యాణ్ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, యాదాద్రి కలెక్టర్ పమేలా సత్పతి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఎస్ఎంసీ చైర్మన్ అవార్డు అందుకున్నారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి అన్ని విధాల అభివృద్ధి చేసినందుకుగాను మండల ఉత్తమ పాఠశాల అభివృద్ధి చైర్మన్ అవార్డును మంగళవారం కలెక్టరేట్ లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జరిగిన విద్యా దినోత్సవంలో ఆయన అందుకున్నారు. పాఠశాలకు ఉత్తమ అభివృద్ధి అవార్డు రావడం పట్ల హెచ్ఎం రవీందర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**– టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్**

**భువనగిరి, జూన్ 20 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని స్థానిక మైనార్టీ షాదీఖానాలో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో ఏండ్ల నుండి పనిచేస్తున్నా నేటికి సంస్థ నుండి ఎలాంటి వేతనాలు లేకుండా స్వచ్ఛందంగా ప్రభుత్వానికి ప్రజల వద్ద మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులమని అన్నారు. అద్దె భవనాల్లో ఉంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. తక్షణమే జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇడ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రైవేటు పాఠశాలలో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజులో రాయితీ కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు జారీచేసిన హెల్త్



కార్డులు కార్పోరేట్ హాస్పిటల్లో పనిచేయక ఇబ్బందులు పడుతున్నామని ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దం ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్ ,రాష్ట్ర నాయకులు బత్తుల గణేష్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ రహమాన్, షేక్ రషీద్, నవీన్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్ బాబు, భువనగిరి మండల అధ్యక్షులు బాబు, తుర్కపల్లి మండల అధ్యక్షులు షేక్ బురా న్, రాజపేట మండల ప్రధాన కార్యదర్శి నరేష్ ,ఆలేరు మండల అధ్యక్షులు సంపత్, గుండాల మండల అధ్యక్షులు నరేష్ , ఉపాధ్యక్షులు సునీల్, చౌటుప్పల్ మండల అధ్యక్షులు మొహమ్మద్.అంజద్, పోచంపల్లి మండల అధ్యక్షులు జగన్, ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ అజీజ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ,బొమ్మల రామారం మండల అధ్యక్షుడు విజయ్ రాజ్, వలిగొండ మండల అధ్యక్షుడు నరేందర్, రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి విజయ్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షులు షానూర్ జన్మదిన వేడుకలు

**భువనగిరి, జూన్ 20 (మనం న్యూస్):**
భువనగిరి పట్టణంలోని స్థానిక మైనార్టీ షాదిఖానాలో మంగళవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ భాయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరయ్యారు.అనంతరం జర్నలిస్టులు కలిసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దం ఉదయ్ కుమార్ రెడ్డి ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్ ,రాష్ట్ర నాయకులు బత్తుల గణేష్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య, జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ రహమాన్, షేక్ రషీద్ నవీన్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్ బాబు, భువనగిరి మండల అధ్యక్షులు బాబు, తుర్కపల్లి మండల అధ్యక్షులు షేక్ బురాన్, రాజపేట మండల ప్రధాన కార్యదర్శి నరేష్ ,ఆలేరు



మండల అధ్యక్షులు సంపత్, గుండాల మండల అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు సునీల్, చౌటుప్పల్ మండల అధ్యక్షులు మొహమ్మద్.అంజద్, పోచంపల్లి మండల అధ్యక్షులు జగన్, ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ అజీజ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ,బొమ్మల రామారం మండల అధ్యక్షుడు విజయ్ రాజ్, వలిగొండ మండల అధ్యక్షుడు నరేందర్, రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి విజయ్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

**ఆత్మకూర్(ఎం),**
**జూన్ 20 (మనం న్యూస్):**
రైతు సమన్వయ అధ్యక్షుడు గ్యాస్ ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఇంద్రానగర్ లో కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు వెంకటనారాయణ రెడ్డి, ఏనుగు రాజిరెడ్డి, ఇందిరానగర్ కాలనీవాసులు గట్టు రాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యా దినోత్సవ వేడుకలు

**చింతలపాలెం, జూన్ 20( మనం న్యూస్):** విద్యా దినోత్సవ కార్యక్రమంలో శానంపూడి సైదిరెడ్డి ఈరోజు చింతలపాలెం లోని కృష్ణాపురం మరియు చింతిరియాల గ్రామాల ఎంపీపీ ఎస్ పాఠశాలలో నిర్వహించిన విద్యా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి చింత్రియాల మరియు కిష్టాపురం పాఠశాలల్లోని మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా నిర్మించిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ఉపాధ్యాయులు నాయకులు



ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 26 నుండి రైతుబంధు నిధులు విడుదల

**త్రిపురారం, జూన్ 20 (మనం న్యూస్):**
త్రిపురారం మండలంలో ఈ నెల 26వ తేదీ నుండి 11 వ విడత రైతు బందు ఎకరాకు 5000 రూపాయలు వానకాలం పెట్టుబడి సాయం నేరుగా రైతు ఖాతాలో వేయాలని రైతు భాంధవుడు, రైతు పక్షపాతి,కెసిఆర్ గారు అధికారులను ఆదేశించినట్లు మండల రైతు బందు సమితి అధ్యక్షుడు అనుముల అనంతరెడ్డి తెలిపారు. గతంలో రైతు బందు రాని వారు వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించి సహాయం పొందాలని సూచించారు.



## ఘనంగా జానారెడ్డి జన్మదిన వేడుకలు



**త్రిపురారం, జూన్ 20 (మనం న్యూస్)** ఈరోజు త్రిపురారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జెడ్ పి టి సి ధనావత్ భారతి భాస్కర్ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ మహిళా కాంగ్రెస్ పార్టీ ఆ్యక్షురాలు పద్మ వర్కింగ్ ప్రెసడెంట్ బిట్టు రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అలంపల్లి జానయ్య ఉప సర్పంచ్ ఇఖ శ్రీను గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కఆ రవి, చిలుముల శ్రీను గుండేబోయిన వేణు గౌడ్ సైదులు రవి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బుసి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు



**హాలియా, జూన్ 20(మనం న్యూస్):** బుసి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిడమానూరు, హాలియా మండలంలో గల విధి వ్యాపారులకు ఎండలకు ఉపసమనం కోసం మంగళవారం గొడుగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దిలీప్ రెడ్డి, అంకతి వెంకట రమణ, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, వెంకన్న, ఫౌండేషన్ మండల ఎగ్జిక్యూటివ్ జగదీష్,కో ఆర్డినేటర్ లింగయ్య,ఫౌండేషన్ ఇంచార్జ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్య దినోత్సవ వేడుకలు



**త్రిపురారం, జూన్ 20 (మనం న్యూస్):** త్రిపురారం మండల దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవ సందర్భంగా త్రిపురారం మండలం కంపసాగర్ మోడల్ స్కూల్లో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మరల చంద్రారెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దాసరి అడిమయ్య, ఎంపీడీవో అలివేలు మంగమ్మ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బురుగు నిర్మల, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్య నీడలో కాకతీయ కళాఖండాలు..

## ..కాపాడుకోవాలని అంటున్న పురావస్తు పరిశోధకుడు ..డాక్టర్ శివ నాగిరెడ్డి

**నాగార్జునసాగర్, జూన్ 20 (మనం న్యూస్) :** నాగార్జునసాగర్ కృష్ణా నది తీరాన పునర్ నిర్మించబడిన ఏలేశ్వరం మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో రోడ్డు పక్కన క్రీస్తు శకము ఎవరు రేపు శివ రామ పుట్టినరోజు 13వ శతాబ్దం నాటి కాకతీయుల కాలం శిలాఖండాలు అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని పురావస్తు పరిశోధకుడు ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుద్ధ వనం సందర్శన లో భాగంగా సాగర్ కు వచ్చిన ఆయన పునర్ నిర్మించబడిన ఏలేశ్వరం స్వామి ఆలయ పరిసరాలను పరిశీలించి అక్కడ చెల్లాచెదురుగా పడి ఉన్న చక్కటి పనితనంతో చేసిన కళాఖండాలను నల్ల సానపు రాతి తో చేసిన యోని ఆకారపు శివలింగ పానిపట్టం ,ద్వారా శాఖ ,ఆలయ గోడ స్తంభం పైకప్పుల బండలు మొత్తం 20కి పైగా అక్కడ పడి ఉన్నాయని ఆయన తెలిపారు .నాగార్జునసాగర్ జలాశయం లో నీటి ముంపునకు గురైన సమయంలో ఏలేశ్వరం స్వామి దేవాలయాన్ని ఏలేశ్వరం నుండి అప్పటి పురావస్తు కేంద్ర శాఖ అధికారి ఆర్ .సుబ్రహ్మణ్యం తరలించి 1960 సంవత్సరంలో హిల్ కాలనీలో పునర్మించారని అన్నారు.



వాటిలో కొన్నిటిని ఆలయము బయట రోడ్డు పక్కన పడవేశారని అప్పటినుండి ఇప్పటివరకు వాటిని పట్టించుకున్న వారు లేరన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వాటిని భద్రపరచాలని కనీసం దేవాలయ కమిటీ అయిన బయట పడి ఉన్న వాటిని దేవాలయ లోపలకు చేర్చాలని కోరారు.

# కెసిఆర్ మన ఊరు మనబడి తో పాఠశాలల అభివృద్ధి ఎంపీటీసీ గోరిగే సత్తయ్య

**చండూర్, జూన్ 20 (మనం న్యూస్):** గట్టుప్పల మండలం తేరటు పల్లి లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈరోజు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సదాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యా దినోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షు లు గోరిగే సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు పాఠశాలల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని 2014 తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక మన ఊరు మన బడి పేరుతో విద్యా శాఖకు అధిక నిధులు కేటాయించి పాఠశాలలు అభివృద్ధి అయ్యేటట్లు చేశారని అందులో భాగంగానే మన పాఠశాల కూడా మన ఊరు మనబడ కి ఎంపిక చే సి ఇరవై ఒక్క లక్షల నిధులు ఇచ్చారని ఆ నిధులతో పాఠశాల అభివృద్ధి మరియు మౌలిక వసతుల కల్పనకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు విద్యాశాఖకు అధికనిధులు కేటాయిస్తూ పాఠశాలల అభివృద్ధి లోపాలు పంచుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అండగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మలిగే లింగస్వామి పంచాయతీ కార్యదర్శి శివ దళిత బంధు జిల్లా కోఆర్డినేటర్ బరిగెల లింగయ్య బరిగల రవి పాఠశాల ఉపాధ్యాయ బృందం అంగన్వాడి టీచర్లు విద్యార్థిని విద్యార్థులు పేరెంట్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# దేశ ప్రజలందరూ మోదీ పాలన మెచ్చుకుంటున్నారు: దూడల బిక్షం గౌడ్

**నల్గొండ, జూన్ 20( మనం న్యూస్):** భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జీ సుపరిపాలన దేశ ప్రజలందరూ మెచ్చుకుంటున్నారని, మళ్లీ మోదీ యే ప్రధాని కావాలనేది మెజారిటీ ప్రజల అభీష్టమని భారతీయ జనతా పార్టీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ అన్నారు. మహా జన సంపర్క్ అభియాన్ పురస్కరించుకుని చండూరు మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోదీ జీ తొమ్మిది సంవత్సరాల పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశ ప్రజలందరి మన్ననలు పొందారని, దేశంలో అవినీతి, ఉగ్రవాదం, లేకుండా సుభిక్షంగా ఉండాలంటే బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమని ఆయన అన్నారు. రేపు కార్యకర్తలందరూ ప్రజలతో మమేకమై యోగా దినోత్సవం జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కోసం మొదటి నుండి ఎన్నో అవరోధాలను ఎదుర్కొని పనిచేసిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులకు సన్మానం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యదర్శి దర్శనం వేణు కుమార్, సీనియర్ నాయకులు బొబ్బల మనోహర్ రెడ్డి, ఊడుగు వెంకటేశం, సుధాకర్ రెడ్డి, కాసాల జనార్దన్ రెడ్డి, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి, కొత్తపాటి సతీష్, గంజి కృష్ణయ్య, పిన్నింటి నరేందర్ రెడ్డి, నరసింహ గుప్త, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ యోగా దినోత్సవ శుభాకాంక్షలు – పల్లపు బుద్ధుడు

**చిట్యాల, జూన్ 20(మనం న్యూస్):** చిట్యాల మండల మరియు మున్సిపాలిటీ ప్రజలకు జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు శుభాకాంక్షలు తెలియజేశారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ గురూజీ విశ్వశాంతి కొరకు ప్రతి ఒక్కరు ప్రతినిత్యం యోగా చేయాలని అదేవిధంగా సుదర్శన క్రియ, ప్రాణాయామం, మెడిటేషన్ చేయడం ద్వారా అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉంటారు అన్నారు, సర్వరోగ నివారిణి యోగ అని పల్లపు బుద్ధుడు అన్నారు, యోగ అంటే వ్యాయామ సాధనల సమాహారాల ఆధ్యాత్మిక రూపం అని, మోక్ష సాధనలో భాగమైన ధ్యానం అంతః దృష్టి పరమానంద ప్రాప్తి లాంటి ఆధ్యాత్మిక పరమైన సాధనలకు పునాది అని, ధ్యానయోగం ఆధ్యాత్మిక సాధనకు, మానసిక ఆరోగ్యానికి చక్కగా తోడుపడుతుందని, పతంజలి యోగ సూత్రాల ద్వారా ధారములో మణులను చేర్చినట్లు యోగశాస్త్రాన్ని పతంజలి ఒక్కచోట చేర్చారన్నారు, శరీర ధారుడ్యానికి, ఆరోగ్య సంరక్షణకి రోగ నిరోధకానికి సహాయ పడే శారీరక ఆసనాలను అష్టాంగ యోగము వివరిస్తుందన్నారు. జీవితం ఆనందదాయకంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు యోగా, సుదర్శన క్రియ ప్రతినిత్యం చేయాలన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ ద్వారా హ్యాపీనెస్ అనే కోర్సుతో ఒత్తిడిని పారదోలి ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ మన ఆరోగ్యాన్ని మరియు జీవశక్తిని పెంపొందిస్తుంది అన్నారు, ధ్యానం మరియు ఉఛ్వాస నిశ్వాసలను చక్కగా పొందుతారని తెలియజేశారు. శ్వాసను పట్టుకో ఆరోగ్యాన్ని పెంచుకో జీవితం ఆనందదాయకంగా ఉంటుందన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవి శంకర్ గురూజీ ప్రపంచవ్యాప్తంగా 186 దేశాల లోని అన్ని



వర్గాలవారు 45 మిలియన్ ప్రజలకు దీని ద్వారా గొప్ప ప్రయోజనాలను పొందారన్నారు. అదేవిధంగా చిట్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో యోగా, సుదర్శన్ క్రియ కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరికి ఆరోగ్యాన్ని ఆనందాన్ని పంచాలని ఒక లక్ష్యంతో ముందుకెళ్తామన్నారు.

## పైలాన్ కాలనీలోని మోడల్ హైస్కూల్ లో విద్యాదినోత్సవం



**నాగార్జునసాగర్ జూన్ 20 (మనం న్యూస్) :** పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమం చేపట్టినది.తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పైలాన్ కాలనీలోని మోడల్ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు, బడిబాట కార్యక్రమం నిర్వహింస్తున్నామని ఇందులో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి బడి బయటి పిల్లలను గుర్తించనున్నామని తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్ చేసేలా కృషి చేయనున్నామని.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారి విజయకుమార్, ఉపాధ్యాయులు తావుర్య, రమణ,కోటేశ్వరి,స్పందన, రవికుమార్ లు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమానికి కృషి: ముద్దం సత్తమ్మ మారయ్యగౌడ్



**చింతపల్లి జూన్ 20(మనం న్యూస్):** విద్యార్థుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచి ముద్దం సత్తమ్మ మారయ్యగౌడ్ అన్నారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా చింతపల్లి మండలం తక్కళ్లపల్లి గ్రామంలోనిప్రాధమిక పాఠశాల్లో మంగళవారం జాతీయజెండాను ఎగర వేశారు. ఈ మేరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పొగాకు శ్రీశైలం, ఎస్ఎంసీ ఛైర్మన్ మేతరి శ్రీను, మాజీ సర్పంచి గుండ్లపల్లి అనిత నర్సిరెడ్డి, ఎఫ్ఆర్సీ ఛైర్మన్ మేతరి ఏసు, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన మండల కమిటీ ఎన్నిక



**బీబీనగర్, జూన్20, (మనం న్యూస్) :** ఫోటోగాఫర్స్ అసోసియేషన్ నూతన మండల కమిటీని జిల్లా అధ్యక్షులు బీమిడి మాధవరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా యాస నర్సింహా రెడ్డి, గౌరవ అధ్యక్షులు శివరాం రెడ్డి, ఉపాధ్యక్షులు బాలరాజు ప్రధాన కార్యదర్శి నేల్లుట్ల బాలకృష్ణ, కోశాధికారి ఎలిమినేటి శ్రీకాంత్ రెడ్డి, కుటుంబ భరోసా ఇంచార్జీ సురేష్ కార్యవర్గ సభ్యులు ప్రసన్నకుమార్, లింగ స్వామి, మనోహర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగాఫర్స్ మొరిగాడి శ్రీనివాస్, దేవర్పుల దశరథ, నోముల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా దినోత్సం

**తుంగతుర్తి జూన్ 20 మనం న్యూస్ః**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణిచేస్తున్న రాగిజావ, ఏక రూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను ఉమ్మడి నల్లగొండ డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్ సోమవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లింగయ్య, గుండగాని రాములు గౌడ్, రమేష్‌గౌడ్, ముత్యాల వెంకన్న, చెరుకు పరమేష్, జలేందర్, పాఠశాల హెచ్ఎం రమేష్, సుజాత, సిఆర్‌పి సరితా, తదితరులు పాల్గోన్నారు.




పెన్‌పహాడ్‌లో దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జడ్పీటిసి మామిడి అనిత ఉత్సవ కార్యక్రమంలో పాల్గోని మాట్లాడుతూ..... రాష్ట్రం ఏర్పడినాక సిఎం కేసిఆర్ విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులను కల్పిస్తు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని కొనయాడారు. అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాగిజావ, అల్పాహారం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శేషగిరిరావు, ఎంపిడిఓ బాణాల శ్రీను, ఎంఈఓ నకిరికంటి రవి, వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

# ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలిః ఎమ్మెల్యే గాదరి

**తిరుమలగిరి, జూన్ 20 మనం న్యూస్ః**
ఈ నెల 26వ తేదిన బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహాక అధ్యక్షుడు మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ చేతులమీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనతో పాటు తుంగతుర్తి ప్రగతి నివేదిక బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... తిరుమలగిరి మున్సిపాలిటీకి రూ. 20 కోట్ల నిధులతో పుర నూతన భవనం ఇంటిగ్రేటేడ్ మార్కెట్, సిసి రోడ్లు, నీటి వసతి, వైకుంతదామాలకు సూమారు రూ. 60 కోట్ల అభివృద్ధి పనులకు శంకు స్థాపన మంత్రి కేటిఆర్ చేతులమీదుగా చేయనున్నట్లు తెలిపారు. సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని జిల్లా పరిషత్ చైర్మన్‌లు, ఎమ్మెల్యేలు హజరుకాబోతున్నట్లు పేర్కోన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల గ్రామ శాఖల అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మున్సిపల్ చైర్మన్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దశాబ్ధి ఉత్సవాలను జూన్ 2 నుండి 22 వరకు ఎంతో ఘనంగా



నిర్వహిస్తున్నామని, ప్రజలు అదేతరహాలో ఆదరిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆపార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంకినేపల్లి రఘునందన్‌రావు, ఎంపిపి స్నేహలత, కౌన్సిలర్‌లు సరితా, ప్రియలత, కొమ్మినేని సతీష్, సర్పంచ్ ఆకుల వీరయ్య, దూపాటి రవి, శ్రీను, రాముగౌడ్, తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా ఉత్తమ్ జన్మదిన వేడుకలు

**నడిగుడెం జూన్ 20 మనం న్యూస్ః**
నల్లగొండ పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత నలమాద ఉత్తమ్‌కూమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ పద్మవతి యువసేన ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వేపురి సుదీర్ మాట్లాడుతూ...... ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కూమార్‌రెడ్డి మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సాగునీరు, త్రాగునీరు, సబ్‌స్టేషన్‌లు, లిఫ్ట్, అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, ప్రధాన కాలువలు, ఇందిరమ్మ నివాసాలు, ప్రభుత్వ పాఠశాలలో అధనపు గదుల నిర్మాణం, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేశారని కొనియాడారు. మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపిన ఉత్తమ్ మరిన్ని పదవులు పొంది సమాజ సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఎల్గురి నాగరాజు, ఉపేందర్‌గౌడ్, వీరాచారి, శ్రీరాములు, అంజయ్య, సందీప్, అరవింద్, చరణ్, రియాజ్, విజయ్,



హైమద్, నర్సయ్య, శ్రీను, వంశీ, శ్రీకాంత్, శ్రీరామ్, శ్రీను, గోవర్ధన్, మహేష్, వీనేష్, తదితరులు పాల్గోన్నారు.

# ఎవరి ప్రయోజనాల కోసం దశాబ్ధి ఉత్సవాలు



**సూర్యాపేట టౌన్ జూన్ 20 మనం న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం ఇంత హంగు ఆర్భాటాలతో, ఏం సాధించిందని రాష్ట్ర ఉత్సవాలను నిర్వహిస్తుందని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి కోటేశ్వర్రావు అన్నారు. మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి రాష్ట్రపిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డ విజ్ఞాన కేంద్రంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... తొమ్మిది సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఏం అభివృద్ధి చేశారని ఈ ఉత్సవాలని, దళిత ముఖ్యమంత్రి ఏమయ్యాడు, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్‌లు ఎంతమందికి ఇచ్చారు, ప్రభుత్వ ఉద్యోగాలు ఎంతమందికి ఇచ్చారు, పోటీ పరీక్షల ప్రశ్న పత్రాల లీకేజీ ఎందుకు జరుగుతుంది, ఈ లీకేజీలో లక్షల కుంభకోణం ఎవరు చేశారు, రైతు రుణ మాఫి నేటికి ఎందుకు అమలు కాలేదని, ఎందుకు గృహహింసాలో తెలంగాణ రాష్ట్రం రెండోస్థానంలో ఎందుకు ఉందని ప్రశ్నించారు. మధ్యంపైనే రాష్ట్ర ప్రభుత్వ సాధన కొనసాగుతున్న నిజంకాదా, రోగం కంటే వైద్యం ఖర్చులు ప్రమాదకరంగా మారింది నిజం కాదా, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు అవుతున్న రాష్ట్రంలో 34 కస్టడీ మరణాలు ఎందుకు జరిగాయన్నారు.ఇదేనా సంబరాలు అంటు ఎద్దేవా చేశారు. ఈ సభలో న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి దేవిడ్ కూమార్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, నాయకులు బొడ్డు శంకర్, లక్ష్మయ్య, సైదులు, వెంకన్న, ఉదయగిరి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## పెద్ద మైసమ్మ పండుగకు రూ. 25వేలు విరాళం



**తిరుమలగిరి జూన్ 20 మనం న్యూస్ః** మండల పరిధిలోని తొండ గ్రామంలో జరిగే పెద్ద మైసమ్మ పండుగకు బాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య రూ. 25వేలను విరాళాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మేడబోయిన యాదగిరి, హన్మంత్‌యాదవ్, నరేష్, రామచంద్రు, వెంకన్న, దేవయ్య, వెంకటయ్య, ముత్తయ్య, ఉప్పలయ్య, మహిందర్, లచ్చయ్య,మైసయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గోన్నారు.

## మండలంలో ఘనంగా విధ్యాదినోత్సవ వేడుకలు



**సంస్థాన్ నారాయణపురం,జూన్ 20,(మనం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలలోని ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యాదినోత్సవ వేడుకలను నిర్వహించారు. పాఠశాల విధ్యార్దులచే గ్రామాల్లో ర్యాలి నిర్వహించి అనంతరం పాఠశాల విధ్యార్దులకు స్కూల్ యూనిఫామ్‌లు, రాగి జావా, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్‌లు, డిజిటల్ క్లాస్ రూమ్‌లను ప్రారంభించారు. ఈ సందర్బంగా యంపిపి గుత్త ఉమాదేవి, జేడ్పిటీసీ వీరమల్ల బానుమతిలు హజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం విధ్యర్దుల జీవితాల్లో మార్పుతేవాలనే సంకల్పంతోనే డిజిటల్ క్లాస్‌లు, రాగి జావా, ఉచిత పుస్తకాలు, ఉచిత నోట్ బుక్‌లను అందజేస్తున్నారన్నారు. విధ్యార్దుల నాణ్యమైన విధ్య అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విధ్యా ప్రవేటు పాఠశాలలకు దీటుగా వుండే వుందంగా ముఖ్యమంత్రి కేసిఆర్ చోరువ చూపుతునారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, యంపిటిసిలు, వార్డుమెంబర్లు, అధికారులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రూలు పాల్గోన్నారు.

## విద్యా దినోత్సవం విజయోత్సవ వేడుకలు



**నాగార్జునసాగర్ జూన్ 20 (మనం న్యూస్) ః**

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల కళాశాలలో విద్యా దినోత్సవం విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నందికొండ మున్సిపాలిటీ సీఐ బీసన్న మాట్లాడుతూ గతంలో మేము చదువుకున్న రోజుల్లో అరకొర విద్యా సౌకర్యాలు ఉండేవని, నాణ్యమైన విద్య అనేది అందరికీ అందుబాటులోకి వచ్చిందని డిజిటల్ తరగతులు, విద్యా సాంకేతిక పరిజ్ఞానం ఉండేవి కావని ఇప్పుడు పరిస్థితులు మారిపోయి అవన్నీ విద్యార్థులకు అందుబాటులోకి రావడం మంచి విషయం అని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ చైర్మన్ కర్ణ అనూష రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మంద రఘువీర్ పాల్గొన్నారు.

# దశాబ్ది సంబరం.. నేడు విద్యా దినోత్సవం

## ప్రభుత్వం కల్పిస్తున్న వసతులతో.. సర్కార్ బడుల్లో చేరుతున్న విద్యార్థులు

**వేములపల్లి, జూన్ 20 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోయేలా 'మన ఊరు-మన బడి' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నదని మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు అన్నారు. నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని శెట్టిపాలెం , రావులపెంట గ్రామాలలో మన ఊరు మనబడి అభివృద్ధి పనులు పూర్తయిన ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలన్నీ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రూపుదిద్దుకుంటున్నాయని చెప్పారు.నిరుపేదలకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు 'మన ఊరు-మనబడి' కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకున్న పాపాన పోలేదని, దీంతో ప్రభుత్వ పాఠశాలలన్నీ నిర్వీర్యం అయ్యాయని అన్నారు. నేడు ప్రభుత్వ పాఠశాలలకు డిమాండ్ ఏర్పడిందని, ప్రతి బడిలో విద్యార్థుల సంఖ్య పెరిగిపోతున్నదని చెప్పారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల మధ్యాహ్నం భోజనం పథకం 8వ తరగతి వరకు అమలయ్యే పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో 9,10 తరగతులకు కూడా విస్తరించి సన్నబియ్యంతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నది. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు రాగి జావ ను కూడా 1వ తరగతి నుండి 10 తరగతి వరకు ఉదయం రాగి జావను అల్పాహారంగా ఇవ్వబోతున్నారు. తెలంగాణ ఆవిర్భావం జరిగి నవవసంతాలు పూర్తయిన సందర్భంగా గత తొమ్మిది సంవత్సరాలుగా అమలు జరిపిన కార్యక్రమాలు రూపొందించిన పథకాలు పాఠశాల విద్యాశాఖను ప్రగతి బాటలో పయనింప చేయడానికి దోహదపడ్డాయి. అన్ని రంగాల్లో ముందంజలో ఉన్న తెలంగాణ విద్యారంగంలో కూడా అనతి కాలంలోనే అగ్రస్థానానికి చేరడానికి అనుకూలంగా ఉందని భావించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆగ్రో చైర్మన్ విజయసింహారెడ్డి, నల్లగొండ జిల్లా రైతు సమితి అధ్యక్షుడు చింతపల్లి శ్రీనివాసరెడ్డ, ఆర్డీవో చెన్నయ్య, ఎంఈఓ బాలాజీ నాయక్, ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, జడ్పిటిసి ఇరుగు మంగమ్మ, సర్పంచ్ పద్మ సుధాకర్, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, ఎంపీటీసీ పల్ల వీరయ్య, శెట్టిపాలెం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గౌరీ శ్రీను, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, సెక్రటరీ దివ్య, టిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



# కెసిఆర్ సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, జూన్ 20 (మనం న్యూస్) :** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి,విద్యా దినోత్సవ సంబరాల్లో ఉపాధ్యాయులతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొని,గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న విద్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి బాటలో ముందుకు సాగుతున్నదని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ,కొత్తగా గురుకుల పాఠశాలలను నెలకొల్పుతూ,ప్రైవేటు,కార్పొరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని ఆయన అన్నారు.నాణ్యమైన విద్యావిధానం,ఇంగ్లిష్ మీడియంలో బోధన,సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం,పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధిస్తున్నారని ఆయన అన్నారు.పునాది నుంచి పై కప్పు వరకు సర్కారు బడి బలోపేతం 'మన ఊరు - మన బడి,మన బస్తీ -మన బడి' ఆశయం అని ఆయన తెలిపారు.అందరికీ మెరుగైన విద్య అందించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పానికి నిదర్శనం ఈ పథకం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా ప్రమాణాలు గణనీయంగా పెరిగాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కేసిఆర్ సారధ్యంలో నేడు ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ వచ్చిందన్నారు.ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు వృద్ధిలోకి వచ్చాయి అన్నారు.మన బస్తి -మన బడి కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల సుందరీకరణ,మరత్తులు మరియు మౌలిక సదుపాయాలు కలోస్తుందన్నారు.ఈ వేడుకల్లో సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్,విద్యాశాఖ అధికారి సలీం షరీఫ్,స్థానిక ప్రజాప్రతినిధులు చింత కవిత రెడ్డి,చుండూరి వెంకటేశ్వర్లు, పట్టణ కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయులు,ప్రిన్సిపల్ లు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేట్ ఉపాధ్యాయులు ,ప్రజలు,నాయకులు, విద్యార్థులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# వానాకాలం సాగుకు సమాయత్తం

**ఆత్మకూరు(ఎం), జూన్ 20 (మనం న్యూస్):**
కూరెళ్ళ రైతు వేదికలో వానాకాలం సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలకువలు మరియు ఇతర అంశములపై రైతులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ముఖ్యంగా వారిలో విత్తన ఎంపిక, ఎరువుల యాజమాన్యం, చీర పీడల యాజమాన్యం, పత్తిలో తీసుకోవలసిన మెలకువలు రైతులకు వివరించడం జరిగింది వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం డాక్టర్ బి అనిల్ కుమార్, బి మధు, శేఖర్, మండల వ్యవసాయ అధికారిని ఎన్ శిల్పా, ఏఈవో కే క్రాంతి కుమార్, రైతులు మల్లారెడ్డి, నర్సిరెడ్డి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.




## కేసీఆర్ తోనే తండాల అభివృద్ధికి సాధ్యం :ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**త్రిపురారం, జూన్ 20 (మనం న్యూస్):** త్రిపురారం మండలం,రూప్లతండాలో సి.డి.పి ఎమ్మెల్సీ నిధుల ద్వారా 5లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే మట్టి రోడ్ పనుల శంకుస్థాపన≥ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి హాజరై స్థానిక సర్పంచ్,నాయకులు,నేతలతో కలిసి కొబ్బరికాయలు కొట్టి, ప్రారంభించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ తండాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని,సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ పథకాలను ప్రవేశ పెట్టి,అమలు చేస్తున్నారని తండాల అభివృద్దే ధ్యేయంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని అన్నారు.తెలంగాణలో తండాల అభివృద్ధికి సి.యం కేసీఆర్ తోనే సాధ్యమైందని ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్,బాజు జయరాం నాయక్,మాజీ జడ్పీటిసి ధనవత్ ధన్సింగ్ నాయక్,జిల్లా బి.ఆర్.యస్ నాయకులు మార్తి భరత్ రెడ్డి,రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ అనుముల అనంత రెడ్డి,బాలా నాయక్,మండల యువ నాయకులు ధనవత్ రవి నాయక్,ఉప సర్పంచ్ పకీరా,డైరెక్టర్ లక్ష్మా, కలకోండ వెంకటేశ్వర్లు,మంగ్తా, దేవ్ సింగ్,పులా, చరణ్ సింగ్,మొండికత్తి అశోక్, మరియు గ్రామస్తులు,తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే కు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు



**నాగార్జునసాగర్, జూన్ 20 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని,విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచినందుకు గాను నందికొండ మున్సిపాలిటీ లోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గ్రేడ్ 1 రజనీకాంత్ రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ప్రిన్సిపాల్ గా ఎంపికయ్యారు. . ఈ మేరకు మంగళవారం నల్గొండ లోని శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్ జరిగిన కార్యక్రమం లో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్ తదితరుల చేతుల మీదుగా సన్మానం, అవార్డులతోపాటు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజనీకాంత్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల, కళాశాలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేతుల మీదుగా అవార్డును స్వీకరించటం మహాత్మ జ్యోతిబాపూలే సొసైటీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదములు, చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

## భట్టి పాదయాత్రను విజయవంతం చేయాలి

**సూర్యాపేట టౌన్ జూన్ 20 మనం న్యూస్:** నేడు సాయంత్రం సూర్యాపేట నియోజకవర్గం, మండల పరిధిలోని వెదిరెవారి గుడెంకు సిఎల్పి నాయకులు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రవేశించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేటి నుండి 22, 23 వరకు నియోజకవర్గంలోని సూర్యాపేట, చివ్వెంల మండల పరిధిలో ఈ పాదయాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో పాదయాత్ర సందర్భంగా సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య నాయకులు హాజరవుతున్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు హాజరుకాలని కోరారు.

# తెలంగాణలో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం
- మన ఊరు– మనబడి కార్యక్రమంతో విప్లవాత్మక మార్పులు
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**గరిడేపల్లి/నేరేడుచర్ల/పాలకీడు, జూన్20,మనంన్యూస్ః** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గరిడేపల్లి,నేరేడుచర్ల, పాలకీడు, మఠంపల్లి, మేళ్ళచెర్వు, చింతలపాలెం మండలాల్లో నిర్వహించిన విద్యా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మన ఊరు–మన బస్తీ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో నిర్మించిన డిజిటల్ తరగతి గదులను మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వ పాఠశాలలో నిరాధరణకు గురైనాయని టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన విద్యా రంగ వ్యవస్థను మెరుగు పరచడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు మనఊరు–మనబడి పథకం ద్వారా నిధులు కేటాయించి పాఠశాలలను బలోపేతం చేసి పేద విద్యార్థులకు ఇంగ్లీష్‌మీడియం విద్యను అందిస్తున్నామన్నారు. తరగతి గదుల అధునికరణ, విద్యుత్, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, కిచన్, డైనింగ్‌హాల్ నిర్మాణాలు చేపట్టి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చేస్తున్నామన్నారు. పైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల్లో నైతికవిలువలు, ఉన్నతలక్ష్యాలు పెంచుకునే విధంగా విద్యాబోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్, సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి, ఎంఈవో ఛత్రునాయక్,మండల ప్రజాప్రతినిధులు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో రెపరెపలాడిన జాతీయ జెండా

....కుర్మేడ్ పాఠశాల విద్యార్థులకు సామాగ్రిని అందించిన సర్పంచి రుద్రమాదేవీ నరేంద్ర ప్రసాద్

**చింతపల్లి జూన్ 20(మనం న్యూస్):** దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని చింతపల్లి మండలం కుర్మేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు మంగళవారం జాతీయజెండాను ఎగర వేశారు.ఈ కార్యక్రమానికి సర్పంచి రాటకొండ రుద్రమాదేవీ నరేంద్రప్రసాద్ హాజరై విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు, సామాగ్రిని అందజేశారు.అనంతరం మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ఆధ్యాపకులు బోధించే పాఠాలు శ్రద్ధగా విని ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని ఆమె సూచించారు. తల్లిదండ్రులు కలలు కన్న కోర్కెలు తీర్చినప్పుడే ప్రతి విద్యార్థికీ మంచి గుర్తింపు లభిస్తోందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వహయంలో విద్యార్థులకు మౌళిక వసతి సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యనందించి ఉత్తమ పౌరులుగా తీర్చడానికీ కేసీఆర్ కృషి ఆమోఘమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, ఉప సర్పంచి పెంటమళ్ల జంగయ్య, ప్రధానోపాధ్యాయురాలు ఆడపాల వాణీ, కల్యాణీ, జ్యోతిలక్ష్మీ, ఛైర్మన్లు ఎస్‌కే.గౌస్య, పగడాల లాలయ్య, కుర్మేటి పెద్దిరాజు,వార్డు సభ్యులు కే.రాములు, పి.ఆయోధ్య, సీహెచ్.పార్వతమ్మ, కో–ఆప్షన్ సభ్యులు పి.లక్ష్మయ్య, కే.బజారు, మైనార్టీ అధ్యక్షుడు చాంద్‌పాష, సోమప్ప పాల్గొన్నారు.



# అభివృద్ధి చూసే బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**నేరేడుచర్ల,జూన్20,మనంన్యూస్ః** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కల్లూరు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 50కుటుంబాలు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరిబండి సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే సైదిరెడ్డి నివాసంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిని సాధరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పిన అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గతంలో ఏ నాయకుడు చేపట్టని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్న తరుణంలో ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండాపురం ప్రజలు పౌర పఠనాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

---మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రీ మేఘారెడ్డి



**మోత్కూరు, జూన్ 20(మనం న్యూస్) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం సందర్భంగా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం లో పౌర పఠనాలయాన్ని (పబ్లిక్ రీడింగ్ రూమ్)ని మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రీ మేఘా రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండాపురం ప్రజలు,యువత,విద్యార్థులు ఈ పౌర పఠనాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పబ్లిక్ రీడింగ్ రూమ్ లో దిన పత్రికలు,పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్ , మున్సిపల్ వైస్ చైర్మన్ బోల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్ల దబ్బెటీ విజయ,బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, కూరెళ్ళ కుమార స్వామి, మోత్కూరు శాఖా గ్రంథాలయం లైబ్రేరియన్ తూటి మధు సూదన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం



**ఆత్మకూరు(ఎం): జూన్ 20 (మనం న్యూస్):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు జి.ప.ఉ.పా ఆత్మకూర్(ఎం) మండలంలో జరిగిన విద్యాదినోత్సవ కార్యక్రమంలో గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ జాతీయ పతాకావిష్కరణ జరిగింది. ఈ సభాకార్యక్రమంలో పాఠశాల నివేదిక ప్రధానోపాధ్యాయులచే సమర్పించడంతో పాటు విద్యార్థులకు రాగిజావ పంపకం, కొత్త టెక్స్ట్ బుక్స్ పంపిణీ, కొత్తనోట్ బుక్స్ పంపిణీ మరియు కొత్తయూనిఫారం పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖామంత్రిణి సబితా ఇంద్రారెడ్డి ప్రసంగ ప్రతులను విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు టి.గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు తండ మంగమ్మ శ్రీశైలం, గ్రామసర్పంచ్ నగేశ్, ఎం.పి.టి.సి. యాస కవితా ఇంద్రారెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కోరె బీరప్ప, సభ్యులు అఖిల పక్షనాయకులు పి.మల్లేశ్, కో ఆప్షన్ సభ్యులు పరకాల నర్సయ్య, ఎస్ఎంసి సభ్యులు వేముల ఉపేందర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 21న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సదస్సు



**మోత్కూరు, జూన్ 20(మనం న్యూస్) :** వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు అమరుడు వేముల మహేం దర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా జూన్ 21న జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ₹భూమి సామాజిక గౌరవం₹ అనే అంశంపై నిర్వహించే జిల్లా సదస్సుకు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి కోరారు.మంగళవారం మోత్కూరు పట్టణ కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేముల మహేందర్ సామాన్యమైన నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన అతి చిన్న వయసులోనే వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమాల పట్ల ఆకర్షితుడై అనేక ప్రజా ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొంటూ కూలిరేట్లు,ఇండ్లు,ఇండ్ల స్థలాలు,అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని పోరాడారని కొనియాడారు. ఆయన వెంట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మోత్కూరు మండల కార్యదర్శి మెతుకు అంజయ్య,చంద్రయ్య పాల్గొన్నారు

# పట్టు వీడని విక్రమార్కుడు కూసుకుంట్ల

..ఆరు మాసాలలోని నాలుగు సంవత్సరాల పనులు పూర్తి ...విద్యా దినోత్సవ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల వ్యాఖ్యలు

**మునుగోడు, జూన్ 20 (మనం న్యూస్) :** మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పట్టు వీడని విక్రమార్కుడిలా అనునిత్యం పనిచేస్తున్నారని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా నిర్వహించిన విద్య దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై 50 లక్షల రూపాయలతో తరగతి గదుల నిర్మాణం నానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన స్వార్థం కోసం తన ఫౌండేషన్ ద్వారా కోటి రూపాయల వ్యయంతో కొంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో తరగతులకు నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చి విద్యార్థులను మోసం చేశాడని అన్నారు. మునుగోడు లో జరిగిన ఉప ఎన్నికలో విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి మేరకు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన మాట కోసం కట్టుబడి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయాలని పట్టు వీడని విక్రమార్కుల తన వెంట పడి మంజూరు చేయించుకున్నాడని అన్నారు. ఇంకా అవసరమైతే 20 లక్షల రూపాయలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మునుగోడు అభివృద్ధి కోసం తన శక్తి మేరకు కృషి చేస్తూ నిధులు తెచ్చి ఆరు మాసాలలోని నాలుగు సంవత్సరాల అభివృద్ధిని చేసి నిరూపించిన ఘనత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సర్కార్ బడిలో చదివిన విద్యార్థులే రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారన్నారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం కేసీఆర్ తోనే సాధ్యమవుతుందని నేడు తెలంగాణ రాష్ట్రంలో గురుకులం, కస్తూరిబా, వైద్య ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ, ఫారెస్ట్, అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ, ఫిషరిస్ తదితర విద్యాసంస్థలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యం కేసీఆర్ తోనే సాధ్యం అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి పథకం ద్వారా



పాఠశాలలకు పూర్వ వైభోగం తీసుకొచ్చిందన్నారు. తదనంతరం సిడిపి నిధులతో ఐదు లక్షల రూపాయలు నిధులతో గ్రామంలో మహిళ సమైక్య భవనం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, పంచాయతీరాజ్ డిఈ రఘుపతి, ఎంపీడీవో ఆర్ భాస్కర్, ప్రధానోపాధ్యాయుడు యాదగిరి,సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, కోతులారం సర్పంచ్ జాజుల వసంత, కల్వకుంట్ల సర్పంచ్ పగ్గిళ్ల బిక్షమయ్య, పిఆర్ ఏఈ రామకృష్ణ, ఎపీఎం శ్రీదేవి, పాఠశాల చైర్మన్ జీడిమడ్ల యాదయ్య, సీసీలు పాలకూరి అంజయ్య, సంకు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**హుజూర్‌నగర్,జూన్20,మనంన్యూస్ :** పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ టీపీసీసీ అధ్యక్షులు,నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నల్లమాధ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నడుమ భారీ కేక్‌కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు, పలకలు, నోట్‌పుస్తకాలు ముఖ్యనాయకుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. పేదల పెన్నిది కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలను అభివృద్ధి పదంలో నడిపించిన నాయకుడు ఉత్తమ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు, రాష్ట్ర ఐఎన్టీయూసి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్‌కుమార్, గల్లా వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాచ్‌మంచి గిరిబాబు, తేజవత్ రవి నాయక్, కోలపూడి యోహాన్, వీరబాబు, వీరారెడ్డి, యోహన్, సైదా, ఎల్లారెడ్డి, బ్రహ్మం, సత్యనారాయణ, రామరాజు, రామూర్తి, జగన్, సుబ్బరాజు, జ్ఞానయ్య, సైదులు, కోటయ్య, మట్టయ్య, చంద్రశేఖర్, మల్లయ్య, ఎల మంద, చంద్రమౌళి, అజ్జు, పార్వతి, బ్రహ్మరెడ్డి, రాములు, పున్నయ, జయరాజు, వెంకటేశ్వర్లు, ఆనందు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడుల బలోపేతానికి సర్కార్ కృషి

– నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కేతేపల్లి, జూన్ 20,(మనం న్యూస్):** ప్రభుత్వ బడుల బలోపేతానికి అధిక నిధులిచ్చిన ఘనత కేసీఆర్ సర్కార్ ది అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని నేడు విద్యా దినోత్సవం సందర్భంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా కేతేపల్లి మండలంలోని గుడివాడ ప్రాథమిక పాఠశాలను ఆయన ప్రారంభించారు.అనంతరం రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత పాలకులు ఎవ్వరు విద్యా వ్యవస్థను పట్టించుకోలేదని, కానీ నేడు సిఎం కేసీఆర్ పాలనలో పండుగలా విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో, ఆహ్లాదకరమైన తరగతి గదులతో ప్రైవేటు స్కూల్స్ కి దీటుగా మన సర్కారు బడులు మెరుగులు దిద్దుకున్నాయని కొనియాడారు.కేసీఅర్ ప్రభుత్వం ఉంటేనే ఈ పథకాలు కొనసాగుతాయి, మరిన్ని కొత్త పథకాలు రావడానికి ఆస్కారం ఉంటదని ఆయన స్పష్టం చేశారు.మహా నాయకుడు కేసీఆర్ కాపాడుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉన్నదని ముమ్మాటికీ కేసీఆర్ పాలననే మన రాష్ట్రానికి, దేశానికి శ్రీరామరక్ష అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి,జెడ్పీటిసి బొప్పని స్వర్ణలత,సర్పంచ్ శ్రావణ్ కుమార్, ఎంపిటిసి,మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి,ఎంఇఓ, టీచర్స్,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## 23న మేకల అభినవ్ స్మారక పోటీలు



**నల్గొండ, జూన్ 20 (మనం ప్రతి నిధి) :** ఈనెల 23న స్వర్గీయ చెస్ చాంపియన్ మేకల అభినవ్ జన్మదిన సందర్భంగా నల్లగొండ ఉమ్మడి జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ను నిర్వహిస్తున్నట్టు నల్లగొండ జిల్లా చేస్ అసోసియేషన్ కార్యదర్శి కోసనము కరుణాకర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

స్థానిక మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియం సమీపాన గల అరోరా ఐఐటి నీట్ అకాడమీ సౌజన్యంతో, అకాడమీ ప్రాంగణంలో ఓపెన్ కేటగిరి , మరియు బాలబాలి కలకు వేరువేరుగా చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు విజేతలకు 15 వేల రూపాయల నగదు , ట్రోఫీలను బహుమతులుగా ఇవ్వనున్నట్లు, ఉచిత భోజన వసతి కల్పించినట్లు ఆయన తెలిపారు. ఆసక్తికర క్రీడాకారులు తమ ఎంట్రీలను వాట్సప్ నెంబర్ 99854 23823 లో నమోదు చేసుకోగలరు. ఈనెల 23న ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమగును.

**చెస్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ**

మేకల అభినవ్ స్మారక చెస్ పోటీల పోస్టర్ను స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తన నివాసంలో ఆవిష్కరించారు. ప్రతి ఏటా అభినవ్ పుట్టినరోజున ఆయన స్మారక టోర్నమెంట్ను నిర్వహిస్తున్న జిల్లా చెస్ అసోసియేషన్ను అభినందించారు. జిల్లా చేస్తా అసోసియేషన్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ఆరోరసంస్థల అధినేత గొర్రె వెంకట్ రెడ్డి, చేస్తా అసోసియేషన్ ప్రతినిధులు విశ్వ ప్రసాద్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## 'తెలంగాణ విద్యాదినోత్సవం''



**మిర్యాలగూడ, జూన్ 20(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుక లలో భాగంగా మంగళ వారం మిర్యాలగూడ నియోజక వర్గంలో ''తెలంగాణ విద్యాది నోత్సవం'' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పాల్గొన్నారు,ఈ సందర్భంగా మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామం నందు 8 లక్షల 47 రూపాయలతో మరమత్తులు పూర్తీ చేసుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మరియు 12 లక్షల 45 వేల 500 రూపాయలతో మరమత్తులు పూర్తీ చేసుకు న్న రావులపెంట మండల పరిషత్ పాఠశాలను ప్రారంభించారు,అంతకు ముందు జాతీయ జెండా పతాకావిష్కరణ చేసారు. అనంతరం విద్యార్ధులకు యునిఫోరమ్స్‌ను,రాగి జావాను అందజేసారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహ రెడ్డి,నల్గొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,మండల పార్టీ అద్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,యం.పి.పి పుట్టల సునీత కృపయా,జెడ్పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య,రైతు సంఘం జిల్లా మాజీ అద్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి,ఆర్డివో చెన్నయ్య,ఎంఈఓ బాలాజీ నాయక్, సర్పంచ్లు మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి,దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, చెరుకుపల్లి కృష్ణవేణి సుమన్,బి.ఆర్.ఎస్ నాయకులు కాట్రగడ్డ రాజగోపాల్ రావు,కట్టా మల్లేష్ గౌడ్,గౌరు శ్రీనివాస్, మండల యువజన కమిటి అద్యక్షులు పిండి సతీష్ రెడ్డి,ఎంపిడివో అజ్మీర దేవికా,విద్యాశాఖ అధికారులు, యం.పి.టి.సిలు,వార్డ్ మెంబర్లు ,ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు ఇతర విభాగాల కమిటి వారు,అన్నీ గ్రామాల ఆర్ బి ఎస్ గ్రామ కో–ఆర్డినేటర్లు,కార్యకర్తలు,మహిళలు,యువకులు, విద్యార్థులు,బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరు అయ్యారు.

# స్మశాన వాటికను కబ్జా చేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదు :సిపిఐ

**భువనగిరి, జూన్ 20 (మనం న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అర్బన్ కాలనీ సర్వేనెంబర్ 1027 1028 లో రెండు ఎకరాల 10 గుంటల స్మశాన వాటిక భూమిని కబ్జా చేయడం కోసం కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని ఈ విషయంలో రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అన్నారు.కబ్జాకు గురైన స్థలాన్ని మంగళవారం పరిశీలించి అక్కడే కాలనీవాసులతో కలిసి సిపిఐ పార్టీ ప్రతినిధి బృందం ఆందోళన చేయడం జరిగింది. రెవెన్యూ అధికారులు చొరవ చూపి స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రహరీ నిర్మించకుండా కబ్జాకు ప్రయత్నిస్తే సిపిఐ పార్టీ ఊరుకోదని కాలనీ వాసులతో కలిసి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి సమస్య పరిష్కారం చేసే దిశగా ప్రయత్నించాలని కోరారు. ఈ నిరసన ధర్నాలో కాలనీవాసులతోపాటు మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి బట్టు నర్సింగరావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సవిత, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వస్తువుల అభిలాష్, పట్టణ కార్యవర్గ సభ్యులు చింతల పెంటయ్య, ఎండి వాహబ్ తదితరులు పాల్గొన్నారు.